క్లుప్తంగా

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

బోయినపల్లి: జిల్లాకేంద్రంలో ఈనెల 18న జరిగే మాల -మాల ఉపకులాల సామాజిక రాజకీయ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని రూపొందించిన కరపత్రాన్ని మండలంలోని రామన్నపేట, కొదురుపాక గ్రామాల్లో బుధవారం మాల సంఘాల జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. సిరిసిల్లలో జరిగే అవగాహన సదస్సులో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. జాతీయ కార్యదర్శి రాగుల రాములు, జిల్లా కన్వీనర్ వంకాయల భూమన్న, మండల కన్వీనర్ ర్యాకం రాజేశ్, ర్యాకం మహేందర్, మల్లేశ్, సింటూ, తిరుమలేశ్, హరీశ్, సాయిరామ్, శ్రీధర్, సంపత్, రాంబాబు, రాజశేఖర్, మధు, వినోద్, హరీశ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే స్వచ్ఛందంగా అప్పగించాలి



తంగళ్లపల్లి: మండలంలో ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టా చేసుకున్నవారు, ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా కలెక్టర్‌కు అప్పగించాలని లేకపోతే చర్యలు తప్పవని ఎస్సై రామ్మోహన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన జిందం దేవదాస్, సురభి నవీన్‌రావు, కోడూరు భాస్కర్, కోడి అంతయ్య, బండి దేవదాస్‌లపై తహసీల్దార్ ఫిర్యాదుతో ఇప్పటికే కేసులు నమోదుచేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. వారికి సహకరించిన అప్పటి తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వోలపై కూడా కేసులునమోదు చేశామన్నారు. స్వచ్ఛందంగా ప్రభుత్వభూములు వాపస్ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి



కోనరావుపేట: రైతుల ఆర్థికాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. మామిడిపల్లి శ్రీరామ ఆదర్శ సొసైటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్ సాసాల మల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సొసైటీ చైర్మన్ కొడుక రమేశ్, డైరెక్టర్లు కల్లెట్ల ఎల్లయ్య, సాసాల రాజారాం, దావెర మనోహర్, కోల రాంప్రసాద్, సాసాల వెంకటేశ్, బడుగు కిష్టయ్య, కులేరు బాబు తదితరులు పాల్గొన్నారు.

పసుపుబోర్డు ఏర్పాటుపై హర్షం

కోనరావుపేట: బీజేపీ సంక్రాంతి కానుకగా తెలంగాణకు పసుపు బోర్డు ప్రకటించడంపై ఆ పార్టీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ హర్షం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని, మోదీ, పీస్ గోయర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ, సురేశ్, చర్లపల్లి వామన్, కూస సురేశ్, మధు, సురేశ్, తిరుపతి, అఖిల్, లక్ష్మణ్, విజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు



వీర్నపల్లి: మండలకేంద్రంలో ఏఎస్సై మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఏఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యంతాగి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. మద్యంతాగి వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

అధ్యక్షుడి బరిలో ఆరుగురు

ఎల్లారెడ్డిపేట: బీజేపీ మండల అధ్యక్షుడి కోసం ఆరుగురు బరిలో ఉన్నారు. అందులో ముగ్గురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, మరో ముగ్గురు బీసీ వర్గానికి చెందిన వారున్నారు. మండల అధ్యక్ష పదవికి గట్టిపోటీ ఉంది. ఈ పదవికోసం మండల కేంద్రానికి చెందిన చందుపట్ల లక్ష్మారెడ్డి, పదిరకు చెందిన చల్ల సత్యంరెడ్డి, అదే గ్రామానికి చెందిన మద్దుల బుగ్గారెడ్డి పోటీపడుతుండగా, బీసీ సామాజిక వర్గానికి చెందిన రాచర్లగొల్లపల్లికి చెందిన దాసరి గణేశ్, అల్మాస్‌పూర్‌కు చెందిన సింగరవేణి కృష్ణ, నారాయణపూర్ గ్రామానికి చెందిన బొమ్మిడి స్వామి బరిలో ఉన్నారు. పోటీలో ఉన్నవారు జిల్లా అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారు. కొత్తవారికి అవకాశం ఇవ్వాలని జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కేంద్ర హోంమంత్రి బండి సంజయ్‌కుమార్‌తో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.



సిరిసిల్ల టౌన్: విజేతలకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ



వేములవాడ రూరల్ : ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ రాజు



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఘనంగా సంక్రాంతి వేడుకలు

జిల్లావ్యాప్తంగా సంక్రాంతి సంబురాలను మంగళవారం సంబురంగా నిర్వహించారు. మహిళలు ఇళ్లముందు కల్లాపితో శుభ్రంచేసి రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టారు. సిరిసిల్ల పట్టణంలో, తంగళ్లపల్లి మండలం పద్మనగర్, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం సేవాసంస్థ ఆధ్వర్యంలో, గంభీరావుపేట మండలం దోసల గూడెంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో, ముస్తాబాద్ మండలకేంద్రంలో, వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కోనరావుపేట మండలం కనగర్తిలో కాట్రేవుల పండుగ నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కోనరావుపేట : కనగర్తిలో పూజలు నిర్వహిస్తున్న రైతులు



తంగళ్లపల్లి: పద్మనగర్‌లో ముగ్గుల పోటీలు



గంభీరావుపేట: విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆర్టీసీ డీఎం ప్రకాశ్‌రావు



సిరిసిల్ల టౌన్: ముగ్గులు వేస్తున్న మహిళలు



భోగి వేడుకలు నిర్వహిస్తున్న కుటుంబం



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో ముగ్గుల పోటీల విజేతలతో నిర్వాహకులు



సిరిసిల్ల టౌన్ : ముగ్గులు వేస్తున్న మహిళలు

ప్రభుత్వ భూములను దళితులకు పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వేణు

ఇల్లంతకుంట: మండలంలో 15 వందల ఎకరాల ప్రభుత్వ భూమిని రాజకీయ నాయకులు దొంగ పట్టాలు చేసుకొని అక్రమంగా రూ.10 కోట్ల రైతు బంధు పొందుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఆరోపించారు. బుధవారం పొత్తూరులో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఈ ఆక్రమణ భూదందా కేసులో ఎమ్మార్వోల ప్రమేయం ఉందన్నారు. ఇల్లంతకుంట, అనంతారం, ఒగులాపూర్, వెల్జీపూర్, రామోజీపేట గ్రామాల్లో అక్రమ భూదందా జరిగిందన్నారు. ఇందులో కోట్లాది రూపాయలు చేతులు మారాయని, రెవెన్యూ అధికారుల ఆస్తుపై సీబీఐ విచారణ జరపాలన్నారు. జిల్లాలో లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, 20 వేల దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మండల సీపీఐ కార్యదర్శి భూంపెల్లి భూంరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్, మీసం లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సావనపెల్లి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

వేములవాడరూరల్: వేములవాడ పరిధిలోని శాత్రాజుపల్లి రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కొమ్ముల స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అన్నాడీ జనార్దన్, ఉపాధ్యక్షులుగా గడ్డం మాధవ రెడ్డి, మిట్టపెల్లి మల్లారెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, కార్యదర్శులుగా అన్నాడి స్వామి రెడ్డి, ఏడుమల రాజిరెడ్డి, నల్ల సతీశ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పంచాయతీ కార్మికుల నిరసన

ఎల్లారెడ్డిపేట: తమకు ఆరునెలలుగా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం నిరసన తెలిపారను. బండలింగంపల్లిలో ఆరుగురు కార్మికులు పనిచేస్తున్నారు. గత ఆరునెలలుగా జీతాలు రాక కుటుంబాలు గడవడం ఇబ్బందిగా ఉందని, పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్మికులకు నెలనెలా జీతాలు సక్రమంగా అందేలా చూడాలని కోరుతున్నారు.



సంక్షిప్త వార్తలు

● మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

వేములవాడఅర్బన్: మనస్తాపంతో ఓ మహిళ బుధవారం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి శివారులోని కోనరావుపేట మండలం బావుసాయిపేటకు చెందిన గంగిరెద్దుల కాలనీవాసులు కొన్ని రోజులుగా గుడారాలు వేసుకుని ఉంటున్నారు. రజిత (21) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. బుధవారం ఉదయం గుడారంలోనే ఉరివేసుకుంది. మృతురాలి భర్త రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

● మిషన్ భగీరథ లైన్‌మెన్ మృతి

గంభీరావుపేట: మిషన్ భగీరథలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన తలారి బాబు (42) మృతి చెందాడు. బాబు భార్య వనజ, పిల్లలు సంక్రాంతి పండుగ కోసం హైదరాబాద్ వెళ్లారు. బాబు తాను అద్దెకు ఉంటున్న ఇంట్లో తిని పడుకున్న సమయంలో గుండెపోటు లేదా, ఇతర కారణం చేతనో మృతిచెందినట్లు మృతుడి భార్య వనజ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు..

బోయినపల్లి: మండలంలోని తడగొండకు చెందిన కంబాల రాజు(22) ఈనెల 9న పురుగులమందు సేవించగా.. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన లచ్చయ్య-మంజుల దంపతుల కొడుకు రాజు బతుకుదెరువు కోసం కొన్నాళ్ల క్రితం దుబాయి వెళ్లి వచ్చాడు. దుబాయి నుంచి వచ్చాక గ్రామంలో వ్యవసాయం చేయడంతోపాటు హమాలీ పనులు చేసేవాడు. అప్పులు అయ్యాయనే బాధతో ఉండేవాడు. తరచూ మద్యం తాగుతూ గొడవ చేస్తుండగా తండ్రి మందలించడంతో ఈనెల 9న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబికులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. తండ్రి లచ్చయ్య ఫిర్యాదుతో పోలీసులు కేసునమోదు చేశారు.

● రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం మల్లారంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హన్మాజీపేట గ్రామానికి చెందిన వికృర్తి రాము వేములవాడకు బైక్‌పై వెళ్తుండగా మల్లారం వద్ద ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో రాముకు తీవ్ర గాయాలుకాగా స్థానికులు చికిత్స నిమిత్తం 108లో వేములవాడలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురం గ్రామ శివారులో కారు ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన కారు సిరిసిల్ల వైపు వస్తుండగా వేములవాడ పరిధి మున్సిపల్ తిప్పాపూర్‌కు చెందిన నరాల శివకుమార్ కరీంనగర్ వైపు వెళ్తున్నాడు. అనుపురం గ్రామంలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శివకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

● ఇసుక తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

సిరిసిల్లక్రైం: మానేరునుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. సాయినగర్‌కు చెందిన కుందెన సాయిశరత్ సిరిసిల్లలోని సాయినగర్ మానేరు వాగునుంచి ఇసుకను అక్రమ తరలిస్తున్నారన్న సమాచారంతో బుధవారం పోలీసులు అక్కడికి వెళ్లగా సాయిశరత్ ట్రాక్టర్ వదిలిపెట్టి పారిపోయాడు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, కేసు నమోదు చేసి సాయిశరత్ రిమాండ్‌కు తరలించిననట్లు సీఐ పేర్కొన్నారు.

● ఆలయ నిర్మాణానికి విరాళం

కోనరావుపేట: మండలంలోని పల్లిమక్త గ్రామంలో నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎనగంటి రమేశ్ రూ. 10, 116 విరాళంగా అందజేశారు. గ్రామ శివారులో నూతనంగా దుర్గమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో జిన్న అనిల్, ఆనందం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందిస్తున్న చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అశోక్

రుద్రంగి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి షటిల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సిరిసిల్ల అశోక్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, సంద్యాడపు వెంకటేశ్, పులి రాజేశ్, బాసని రాజు, తదితరులు ఉన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్లలో సంక్రాంతి సందర్భంగా యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో సృజన్ టీం మొదటి బహుమతి సాధించగా లక్కం కృష్ణ రూ.5వేలు అందించారు. రెండో విజేతగా గంగారాం సంపత్ టీంకు జెట్టి మనోజ్ రూ.2వేలు అందించారు. కార్యక్రమంలో గండి నరేశ్, జెట్టి మహేందర్, నూనె నగేశ్, వడ్డేపల్లి మధు, ధీటి శేఖర్, పెరుమాండ్ల సందీప్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. మర్తనపేటలో నిర్వహించిన టోర్నమెంట్‌లో హెల్పింగ్ హ్యాండ్స్, గోపి శ్రీధర్ ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. సుద్దాలలో అల్వాల వెంకటేశ్ జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ పోటీ విజేతలకు ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య బహుమతులు అందించారు. మహేశ్, బుర్ర రమేశ్, ఎరవెల్లి విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (బోటు) ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన జట్లకు మంగళవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

పథకాల అమలుపై సమావేశం



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి లత

గంభీరావుపేట: త్వరలో అమలు చేయనున్న పథకాలపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అధికారుల బృందాల ఏర్పాటు, క్షేత్రస్థాయి పరిశీలన, లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ, గ్రామసభలు, డాటా ఎంట్రీ, పథకాల అమలు ప్రారంభం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లత, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

సిరిసిల్ల క్రైం: పట్టణంలోని సిద్ధార్థనగర్‌లో తాళం వేసిన ఇంట్లో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగినట్లు సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ తెలిపారు. గుర్తు తెలియని దొంగలు చొరబడి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని ఎడపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కేమ్మసరం సురేశ్ చోరీ చేసినట్లు గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన శ్రీధర్ రావు



శ్రీధర్‌రావును సన్మానిస్తున్న బండి సంజయ్

తంగళ్లపల్లి : బీజేపీ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన వెన్నమనేని శ్రీధర్ రావు మంగళవారం కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్‌ను కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రా వును సన్మానించి అభినందించారు. పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ తదితరులున్నా రు.

సన్మానం

చందుర్తి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను బీజేపీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మోకిలే విజేందర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజేందర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో జిల్లా వాసి గేయం



పాఠశాల బోర్డుపై కిరణ్‌కుమార్ గేయం

సిరిసిల్లకల్చరల్: జిల్లా కేంద్రానికి చెందిన కవి చిటికెన కిరణ్‌కుమార్ రచించిన గీతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నేర్పిస్తున్నారు. ఇటీవల కిరణ్ రచించిన »ఎగురుతోంది ఎగురుతోంది మువ్వన్నెల జెండా« అనే గీతం సామాజిక మాధ్యమంలో అప్‌లోడ్ చేయడంతో మంచి స్పందన లభిస్తోందని కిరణ్ పేర్కొన్నారు. గీతంలోని ఔన్నత్యాన్ని గమనించిన హైదరాబాద్ అంబర్‌పేటలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ గీతం విద్యార్థులకు నేర్పిస్తున్నట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయుడు తనకు సమాచారం ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా చిటికెన గీతానికి ఆదరణ లభించడంపై జిల్లాలోని పలువురు కవులు అభినందించినట్లు వివరించారు.

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలోని ఎస్సీకాలనీలో ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. స్తంభం పాతది కావడంతో దాని పక్కనే కొత్త స్తంభం వేసి కనెక్షన్లు ఇచ్చారు. పాత స్తంభాన్ని తొలగించడం మరిచారు. దీంతో ఎప్పుడు కూలతుందోనని వారు భయాందోళన చెందుతున్నారు. వెంటనే అక్కడినుంచి స్తంభాన్ని తొలగించి ప్రమాదం జరుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : దివ్య, సెస్ ఏఈ, సెల్ నంబర్: 9440814078

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1997–98లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం వైశ్యభవన్‌లో జరిగింది. పాఠశాలలో చదివిన అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేదామోదర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, భూమిరెడ్డి, రామయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అమృత్‌లాల్ శుక్లా

సిరిసిల్లటౌన్: మాజీ ఎమ్మెల్యే, కామ్రేడ్ అమృత్‌లాల్ శుక్లా జీవితం ఆదర్శప్రాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ పేర్కొన్నారు. అమృత్‌లాల్ శుక్లా వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక అంబేడ్కర్‌చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా అమృత్‌లాల్ శుక్లా తనయుడు శాంతిప్రకాశ్ శుక్లా హాజరై మాట్లాడారు. నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ఎరవెల్లి నాగరాజు, అన్నల్దాస్ గణేశ్, సూరం పద్మ, ఎలిగేటి రాజశేఖర్, శ్రీరాముల రమేశ్‌చంద్ర, మిట్టపల్లి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

పలువురిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి శివారులో ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తనిఖీల్లో ఏఎస్సై కిషన్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన తనిఖీల్లో మద్యం తాగి నడిపిన వారిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మట్టి తరలిస్తున్న వాహనాలు పట్టివేత

గంభీరావుపేట: ముస్తాబాద్ మండలంలోని సేవా లాల్ తండాలోని గుట్ట నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్, తవ్వకాలు చేస్తున్న జేసీబీలను అధికారులు పట్టుకున్నారు. వాహనాలను పోలీసులకు అప్పగించినట్లు తహసీల్దార్ సురేశ్ తెలిపారు.